E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

05- 04-2025 శనివారం | పేజీలు–6 | హైదరాబాద్ | ekaburu.com




గ్రూప్ 1 నియామకాలకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ తెలంగాణం

## గూడు చెదిరిన మూగజీవాలు

# జనారణ్యంలో

## ప్రాణాల కోసం పరుగులు





- సెంట్రల్ యూనివర్సిటీ అడవి నుంచి బయటపడుతున్న జింకలు
- వర్సిటీ హాస్టల్ వద్ద కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన ఓ జింక
- గోపన్ పల్లిలో ప్రాణభయంతో పరుగులు పెట్టిన మరో జింక

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
బాధ్యత లేని ప్రభుత్వాల గొడ్డలి వేటు కారణంగా గూడు చెదిరిన మూగజీవాలు జనారణ్యంలో ప్రాణాల కోసం పరుగులు తీస్తున్నాయి. నిన్నటి వరకు పచ్చటి చెట్ల మధ్య స్వేచ్ఛగా తిరిగిన అడవి జంతువులు నేడు ప్రాణ భయంతో ఇళ్ల మధ్య పరుగులు పెడుతున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న అడవిలో జెసిబిలు కదం తొక్కి పచ్చటి చెట్లను నెలకూల్చడంతో అందులో ఉన్న జింకలు ప్రాణ భయంతో హైటెక్ సిటీ చుట్టుపక్కల కాలనీలకు చేరుతున్నాయి. ఈ క్రమంలో పలు జింకలు వీధి కుక్కల దాడికి గురై గాయపడుతున్నాయి. కంచ గచ్చిబౌలిలోని సర్వేనెంబర్ 25 లో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెట్లను తొలగించి భూమి చదును పనులు తరువాయి 2లో



## తెలంగాణలో ఉత్తమ

# విద్యా వ్యవస్థకు శ్రీకారం



- విద్యా విధానాల పునర్నిర్మాణంపై సీఎం సమీక్ష
- విద్యా కమిషన్ సూచనలు – విదేశీ విధానాలపై అవగాహన
- పరిశీలన ఆధారంగా ఆచరణీయ పాలసీ రూపకల్పనకు దిశానిర్దేశం
- ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే బలమైన భవిష్యత్తుకు పునాది
- తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యం

**ఈ-కబురు,హైదరాబాద్:**
ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చు అయిన వెనకాడమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ, విద్యా కమిషన్‌పై శుక్రవారం (ఏప్రిల్ 4) కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కేకే, విశ్రాంత ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు. పాఠశాల విద్యలో లోపాలు, తీసుకురావాల్సిన సంస్కరణలపై ప్రధానంగా చర్చించారు. పలు దేశాలు, పలు రాష్ట్రాల్లోని విద్యా విధానాలను ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. పరీక్షల విధానం, విద్యా ప్రమాణాల పెంపుపై జయప్రకాష్ నారాయణ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ రూపొందించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యంగా పాలసీ తరువాయి 3లో

### హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

2లో





### చైనా 4 వేల చ.కి.మీ. ఆక్రమించింది





### పశ్చిమబెంగాల్‌లో 25,753 మంది టీచర్ల నియామకం రద్దు




### సాయం చేయడానికి సిద్ధం: మయన్మార్ సైనిక పాలకులకు మోదీ హామీ




### ముంబైలో దుమ్ము తుఫాను.. భారీ వర్షానికి ముందు బీభత్సం..




### ఆఖరి ఓవర్లో తడబడ్డ ముంబయి.. ఉత్కంఠ పోరులో లఖ్‌నవూ విజయం



### అక్రమ వలసలను నియంత్రించండి: యూనస్‌కు ప్రధాని మోదీ సూచన




### స్టాలిన్ సర్కారుకు షాక్.. నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి



# హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి

## జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది.**

**ఈ-కబురు, హైదరాబాద్ :**
బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ మహాసభ గురించి నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జన సమీకరణతో పాటు పలు కీలక అంశాలపై కేసీఆర్ వారితో చర్చించారు. పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో రోజుకు రెండు ఉమ్మడి జిల్లాల నేతలతో కేసీఆర్ సన్నాహక సమావేశాలు తరువాయి 3లో

### వామనరావు దంపతుల హత్య కేసు..

## 3 వారాల్లో రికార్డులు అందజేయండి: సుప్రీంకోర్టు

**తెలంగాణకు చెందిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.**

**ఈ-కబురు,ఢిల్లీ:** తెలంగాణకు చెందిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీబీఐ విచారణ జరపాలన్న పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కేసుకు సంబంధించి వీడియోలు సహా అన్ని పత్రాలు తమ ముందుంచాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. రికార్డులను పరిశీలించి సీబీఐ విచారణపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈమేరకు ధర్మాసనం.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. 3 వారాల్లో రికార్డులు అందజేయాలని ఆదేశించింది. విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.



# ఏపీ చర్యలను చూస్తూ ఊరుకోం..

## రెండు ప్రాజెక్టులపై సుప్రీంకోర్టులో కేసులు వేస్తాం

**ఈ-కబురు, హైదరాబాద్ :**
ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న ప్రాజెక్టులపై తెలంగాణ ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రభుత్వం చేపడుతోన్న ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళ్తామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. రాయలసీమ 2లో

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలు

**ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత పోరాటం చేసిందని, వారి ఆశలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే 53 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.**



**ఈ-కబురు,హైదరాబాద్:**
ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలు ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత పోరాటం చేసిందని, వారి ఆశలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే 53 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చిందని తెలంగాణ తరువాయి 2లో

## ఏపీ చర్యలను చూస్తూ ఊరుకోం..

### రెండు ప్రాజెక్టులపై సుప్రీంకోర్టులో కేసులు వేస్తాం

మొదటి పేజి తరువాయి

ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టులతో తెలంగాణకు నష్టం జరుగుతుందని.. ఈ ప్రాజెక్టుల వల్ల తెలంగాణలో సాగు, తాగు నీటికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు.

గోదావరి ట్రైబ్యునల్ ఉత్తర్వులు, విభజన చట్టాన్ని ఏపీ ఉల్లంఘిస్తోందని.. కేంద్ర ప్రభుత్వం, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండానే ప్రాజెక్టులు చేపడుతున్నారని ఆరోపించారు. నదీ యాజమాన్య బోర్డుల పర్మిషన్ లేకుండానే ప్రాజెక్టులు చేపడుతున్నారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఇప్పటికే అభ్యంతరం తెలిపామని.. ఏపీ ప్రభుత్వం పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తోందని కేంద్ర నిపుణుల కమిటీ కూడా చెప్పిందని పేర్కొన్నారు.

అయినప్పటికీ ఏపీ పరోక్ష మార్గాల్లో ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తోందన్నారు. ఏపీ ప్రభుత్వ చర్యలను తెలంగాణ ప్రభుత్వం చూస్తూ ఉరుకోదని తేల్చిచెప్పారు. ఏపీ సర్కార్ ఏకపక్షంగా నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. కాగా, బనకచర్ల ప్రాజెక్టును వేగంగా నిర్మించాలని ఏపీ కేబినెట్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## గ్రూప్ 1 నియామకాలకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ తెలంగాణం

**ఈ-కబురు,: గ్రూప్ 1 నియామకాలకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్**

గ్రూప్ 1 పోస్టుల నియామకాలకు అడ్డంకి తొలిగింది. జీవో 29ని కొట్టివేయాలని వేసిన పిటిషన్ ను కొట్టివేసింది సుప్రీం కోర్టు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ జీవో 29 ను రిలీజ్ చేసింది ప్రభుత్వం. దీనిని రద్దు చేయాలని గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఏప్రిల్ 4న విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టివేసింది.

దీంతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డు తొలగిపోయింది. ఇప్పటికే గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రిలీజ్ చేసింది టీజీఎస్పీఎస్ సీ. త్వరలో 1:2 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించనున్నారు.

తెలంగాణలో తొలిసారిగా 2022లో గ్రూప్ 1 నోటిఫికేషన్ రిలీజ్ చేసింది అప్పటి ప్రభుత్వం. 503 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చింది . 2022అక్టోబర్, 2023 ఆగస్టులో రెండు సార్లు ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించారు. ఒకసారి ప్రశ్నాపత్రం లీకేజీతో ప్రిలిమినరీ ఎగ్జామ్ రద్దు చేయగా..రెండోసారి బయోమెట్రిక్ తీసుకోని కారణంగా ఎగ్జామ్ ను రద్దు చేశారు. 2024 ఫిబ్రవరి 19న 563 పోస్టులతో రేవంత్ సర్కార్ నోటిఫికేషన్ ఇచ్చింది.





## ముంబైలో దుమ్ము తుఫాను.. భారీ వర్షా నికి ముందు బీభత్సం..

**హైదరాబాద్ ఈ-కబురు:**
**ముంబైలో దుమ్ము తుఫాను.. భారీ వర్షా నికి ముందు బీభత్సం..**

ముంబైని దుమ్ము తుఫాను వణికించింది.. శుక్రవారం ( ఏప్రిల్ 4 ) మధ్యాహ్నం బలమైన గాలులతో చెలరేగిన దుమ్ము తుఫానుకు జనజీవనం స్తంభించింది. సిటీలోని చాలా ప్రాంతాలను దట్టమైన దుమ్ము కమ్మేయడంతో ట్రాఫిక్, రైలు సేవలకు అంతరాయం ఏర్పడింది.ఈ క్రమంలో ముంబైలో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని.. వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షం కురిసే అవకాశమున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించింది ఐఎండీ.
ఇదిలా ఉండగా ముంబైలో దుమ్ము తుఫానుకు సంబందించిన వీడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి.. దుమ్ము తుఫాను ముంబైని వణికించిందని.. ఇది ది మమ్మీ సినిమాలో సీన్ ని తలపిస్తోందని కామెంట్ చేస్తున్నారు నెటిజన్స్.
ముంబై అనూహ్యమైన సిటీ అని.. రోజంతా విపరీతమైన ఎండ ఉంటుందని.. సాయంత్రం అయ్యేసరికి దుమ్ము తుఫాను వస్తుందని.. ఇది చాలా కామన్ అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశారు.



## తెలంగాణలో ఉత్తమ విద్యా వ్యవస్థకు శ్రీకారం

మొదటి పేజి తరువాయి

ఉండాలని అధికారులకు సూచించారు.

మంచి పాలసీ రూపాకల్పన కోసం ఎంత ఖర్చు అయినా వెనకాడబోమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులపై వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి.. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేలా సమగ్ర విధానం పత్రం రూపొందించాలని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలంగా ఉంటుందని అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణిస్తారన్నారు.

# హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

**కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది.**

**సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం**
**నేటి నుంచే అన్ని వర్గాలతో కమిటీ చర్చలు**



**ఈ-కబురు, హైదరాబాద్:**
కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. కమిటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది. "1975లో హెచ్‌సీయూకు కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు.

ఈ భూమి ఎప్పుడూ హెచ్‌సీయూలో అంతర్భాగం కాదు. గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం.. ప్రభుత్వం ఆ భూమిని టీజీఐఐసీ అభ్యర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించింది. పూర్తిగా ప్రభుత్వానికి చెందిన ఈ భూమిలో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం వల్ల సుమారు 5 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా" అని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై భారాస, భాజపా సహా పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు కూడా చేశాయి. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. తాజాగా గురువారం సుప్రీంకోర్టు కూడా ఈ భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. వివాద పరిష్కార దిశగా దృష్టి సారించి మంత్రుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ శుక్రవారం నుంచే వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు జరపనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# గూడు చెదిరిన మూగజీవాలు

# జనారణ్యంలో ప్రాణాల కోసం పరుగులు

మొదటి పేజి తరువాయి

చేపట్టడంతో అందులో ఉన్న జింకలు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇళ్ల మధ్యకు వస్తున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిపై అనేక సంవత్సరాల కోర్టు వివాదం గత కొంతకాలం క్రితం పరిష్కారమైన విషయం తెలిసిందే. కోర్టు వివాదం నుంచి బయటపడిన ఈ భూమిని ఓవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి ఖజానా నింపుకునేందుకు ప్రయత్నించగా, మరోవైపు యూనివర్సిటీ భూమిని వేలం వేయడంపై విద్యార్థి లోకం ఉద్యమ బాట పట్టారు. దీంతో యూనివర్సిటీ విద్యార్థుల ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సదరు 400 ఎకరాల భూమిలో ఉన్న జీవవైవిధ్యాన్ని కాపాడాలని.. యూనివర్సిటీ భూములను భవిష్యత్తు అవసరాల కోసం యూనివర్సిటీకే అప్పగించాలని విద్యార్థులు పోరాటాలకు దిగారు. ఈ వివాదంపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. కాగా అప్పటికే టీజీఐఐసి అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పదుల కొద్ది జెసిబిలతో చెట్లను తొలగించి భూమి చదును పనులను చేపట్టింది. దీంతో సదరు భూమిలోని వృక్షాల మధ్య నివాసం ఉంటున్న జింకలు, నెమళ్లు యూనివర్సిటీకి పక్కనే ఉన్న ఇళ్ల వైపు వస్తున్నాయి.

**జింకపై కుక్కల దాడి...**

తాజాగా శుక్రవారం సెంట్రల్ యూనివర్సిటీ హాస్టల్ పరిసరాల్లోకి ఓ జింక రాగా, అక్కడ ఉన్న వీధి కుక్కలు జింక మీద దాడి చేశాయి. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడింది. జింక అరుపులతో సంఘటనస్థలికి చేరుకున్న విద్యార్థులు కుక్కలను తరిమివేసి యూనివర్సిటీ సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. సెక్యూరిటీ సిబ్బంది సమాచారంతో సంఘటనాస్థలికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది గాయపడిన జింకను చికిత్స నిమిత్తం జూపార్క్ ఆధ్వర్యంలోని వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు.

**గోపన్ పల్లిలో ఇళ్ల మధ్య పరుగులు..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అటవీ ప్రాంతం నుంచి బయటపడిన మరో జింక యూనివర్సిటీకి పక్కనే ఉన్న గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ ఇళ్ల మధ్యకు చేరింది. మొదట ఓ దుకాణంలోకి దూరిన జింక భయంతో తచ్చాడడంతో దుకాణంలోని సామాగ్రి మొత్తం కింద పడిపోయింది. అక్కడి నుంచి బయటపడిన జింకను వీధి కుక్కలు వెంబడించాయి దీంతో ప్రాణభయంతో పరుగులు పెట్టిన జింక రాణి అనే మహిళ ఇంట్లోకి దూరింది. స్థానికుల సమాచారంతో సంఘటనాస్థలికి చేరుకున్న అటవీ, జూ పార్క్ సిబ్బంది జింకను అతి కష్టం మీద పట్టుకున్నారు. మొదట మత్తుమందు ఇవ్వగా జింక స్పృహకోల్పోకపోవడంతో చివరికి వలవేసి జింకను పట్టుకొని జూపార్కుకు తరలించారు.










# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్

## భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలు

మొదటి పేజి తరువాయి

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. సంబంధిత నియామక పత్రాలను మాదాపూర్ సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క అందజేశారు. దామచర్ల మండలం వీర్లపాలెంకు చెందిన 112 మందికి జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అటెండర్లు, ఆఫీస్ సబార్డినేట్ల ఉద్యోగాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలిస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, భూ నిర్వాసితులు వృద్ధులైపోయారు కానీ, ఉద్యోగాలివ్వలేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అలా జరగకుండా భూమి కోల్పోయిన వారికి వెంటనే ఉపాధి కల్పిస్తున్నామన్నారు.

"ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టాం. రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నాం. ఈ పథకానికి రూ.9 వేల కోట్లు కేటాయించాం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నాం. రాజీవ్‌గాంధీ




సూచన మేరకు హైటెక్ సిటీకి నేదురమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ కృషితో నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తాం. హైదరాబాద్‌ను విస్తరిస్తే.. మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఉపాధి కూడా పెరుగుతుంది'' అని భట్టి విక్రమార్క తెలిపారు. యని యువత పోరాటం చేసిందని, వారి ఆశలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 53 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. సంబంధిత నియామక పత్రాలను మాదాపూర్ సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క అందజేశారు. దామచర్ల మండలం వీర్లపాలెంకు చెందిన 112 మందికి జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అటెండర్లు, ఆఫీస్ సబార్డినేట్ల ఉద్యోగాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలిస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, భూ నిర్వాసితులు వృద్ధులైపోయారు కానీ, ఉద్యోగాలివ్వలేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అలా జరగకుండా భూమి కోల్పోయిన వారికి వెంటనే ఉపాధి కల్పిస్తున్నామన్నారు.

"ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టాం. రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నాం. ఈ పథకానికి రూ.9 వేల కోట్లు కేటాయించాం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నాం. రాజీవ్‌గాంధీ సూచన మేరకు హైటెక్ సిటీకి నేదురమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ కృషితో నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తాం. హైదరాబాద్‌ను విస్తరిస్తే.. మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఉపాధి కూడా పెరుగుతుంది'' అని భట్టి విక్రమార్క తెలిపారు.



# సాయం చేయడానికి సిద్ధం

## మయన్మార్ సైనిక పాలకులకు మోదీ హామీ

**మయన్మార్‌కు సాయం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు.**

**ఈ-కబురు:**
భూకంపంతో తీవ్రంగా దెబ్బతిన్న మయన్మార్‌ను ఆదుకొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయ్‌లాండ్‌లో బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్ మిన్ అంగ్ హ్లాయింగ్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఆ దేశాన్ని ఆదుకోవడానికి భారత్ అన్నిరకాల సాయాలు అందిస్తోందని తెలిపారు.

''బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లాయింగ్‌తో భేటీ అయ్యాను. భూకంపంలోని మృతిచెందిన బాధితులకు మరోసారి సంతాపం తెలిపాను. ఈ కఠిన సమయంలో మయన్మార్‌లోని మన సోదర సోదరీ మణులను ఆదుకొనేందుకు అన్నిరకాల సాయం చేస్తున్నాం. ఇదే సమయంలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల గురించి చర్చించాం. ముఖ్యంగా అనుసంధాన, సామర్థ్యాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి వంటివి చాలా అంశాలపై మాట్లాడుకొన్నాం'' అని ప్రధాని ఎక్స్‌లో చేసిన పోస్టులో వెల్లడించారు.

2021లో మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు తర్వాత తొలిసారి జనరల్ మిన్ అంగ్‌తో భారత ప్రధాని భేటీ కావడం ఇదే తొలిసారి. ఈసందర్భంగా భారత సాయానికి మయన్మార్ కృతజ్ఞతలు తెలిపింది.

మయన్మార్ భూకంపంలో మృతి చెందిన వారి సంఖ్య నిన్ననే 3 వేలు దాటేసింది. భారత్‌కు చెందిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పెద్దసంఖ్యలో ఆ దేశంలో సహాయక చర్యలు చేపట్టాయి. ఆ దళం డిప్యూటీ కమాండర్ కునాల్ తివారీ ఈ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 80 మంది సిబ్బంది, నాలుగు జాగిలాలు, రిగ్గింగ్, లిఫ్టింగ్, కటింగ్, బ్రిడ్జింగ్ పరికరాలను మోహరించారు. తమకు స్థానికుల నుంచి పూర్తిస్థాయి మద్దతు లభిస్తోందని తివారీ పేర్కొన్నారు.




# స్టాలిన్ సర్కారుకు షాక్..

## నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి

నీట్ నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరస్కరించారు.

ఈకబురు,చెన్నై: వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నుంచి తమిళనాడు నుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా రాష్ట్రం డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం, డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

''ఈ అంశంపై తమిళనాడు సర్కారు అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ.. నీట్ నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోంది. ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమే. అయితే, వారు (కేంద్రం) మన అభ్యర్థనను తిరస్కరించొచ్చు కానీ.. మన పోరాటాన్ని ఆపలేరు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తాం. న్యాయ నిపుణులను సంప్రదిస్తాం'' అని స్టాలిన్ అసెంబ్లీలో తెలిపారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.

నీట్ పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్రప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధి నుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం.. 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ బిల్లును ఇప్పటికే 2021, 2022లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. అనంతరం గవర్నర్‌కు పంపగా.. పలుమార్లు తిరస్కరణకు గురైంది. దీంతో బిల్లులో కొన్ని మార్పులు చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు.

ఇప్పటికే హిందీ వివాదం, డీలిమిటేషన్ వంటి అంశాలపై కేంద్రం, తమిళనాడు సర్కారు మధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా నీట్ బిల్లును తిరస్కరించడంతో ఇది మరింత ముదిరేలా కన్పిస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.



# ..హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి

మొదటి పేజీ తరువాయి
కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్, వాణిదేవి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నెగోవర్ధన్, ముఠా జైసింహా, మాజీ చైర్మన్ క్రిశాంక్ మన్నెతో పాటు తదితరులు పాల్గొన్నారు.







పార్టీ నాయకులతో కలిసి ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

## జిల్లా బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవంలో

# పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం : గంగాధర్ రెడ్డి**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. నగరంలోని ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన బీజేపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,, పరాల శేఖర్ జి, సుభాష్ చందర్ జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్న గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో బిజెపి పార్టీని మరింత పటిష్టంగా రూపొందిస్తామని అన్నారు. బిజెపి పార్టీని క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లో శేరిలింగంపల్లి, ఎల్బీనగర్ నియోజకవర్గల్లో బిజెపి అఖండ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 8వ తేదీన జరుగనున్న జిల్లా అధ్యక్షుడీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి,వసంత కుమార్ యాదవ్,మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి,నరేందర్ రెడ్డి,మనుభూషణ్, సీనియర్ నాయకులు సంజీవ్,నందు, అశోక్ ,నరేంద్ర ముదిరాజ్, బబ్లు సింగ్ , నరసింహారాజు ,కమలాకర్ రెడ్డి,నరసింహ చారి,విష్ణు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా 4 వేల చ.కి.మీ. ఆక్రమించింది: రాహుల్

**మన దేశానికి చెందిన 4,000 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం సమాధానమివ్వాలని గురువారం లోక్‌సభ సమావేశ శూన్య గంటలో డిమాండు చేశారు.**

**ఈ-కబురు,ఢిల్లీ:**
మన దేశానికి చెందిన 4,000 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం సమాధానమివ్వాలని గురువారం లోక్‌సభ సమావేశ శూన్య గంటలో డిమాండు చేశారు. 'మన భూభాగంలోని 4,000 చదరపు కిలోమీటర్లను చైనా ఆక్రమించింది. అయినా మన విదేశీ వ్యవహారాల కార్యదర్శి (విక్రం మిస్రీ).. చైనా రాయబారితో కలిసి రెండు దేశాల 75 ఏళ్ల బంధం నేపథ్యంలో కేకు కోయడం నన్ను షాక్‌కు గురి చేసింది. ఈ 4,000 చ.కి.మీ. భూభాగాన్ని చైనా తీసుకుందా.. అనేదే నా ప్రశ్న' అని రాహుల్ నిలదీశారు. రాహుల్ ఆరోపణలను భాజపా ఎంపీ అనురాగ్ ఠాకుర్ ఖండించారు. కాంగ్రెస్ హయాంలోనే భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని తెలిపారు.

## పశ్చిమబెంగాల్‌లో 25,753 మంది

# టీచర్ల నియామకం రద్దు

**పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. వీరి నియామక ప్రక్రియ యావత్తూ కళంక పూరితంగా, అక్రమాలతో కూడుకొని ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.**





**సుప్రీంకోర్టులో మమతకుగట్టి ఎదురుదెబ్బ తీర్పు అనంతరం కోల్‌కతాలో విలపిస్తున్న ఉపాధ్యాయులు**

**ఈ-కబురు, ఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. వీరి నియామక ప్రక్రియ యావత్తూ కళంక పూరితంగా, అక్రమాలతో కూడుకొని ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. టీచర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు గత సంవత్సరం ఏప్రిల్‌లో వెలువరించిన తీర్పును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం సమర్థించింది. టీచర్ పోస్టుల నియామకాన్ని తాజాగా చేపట్టి 3 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ''నియామక ప్రక్రియ యావత్తూ సరిచేయడానికి వీల్లేనంత స్థాయిలో కళంక పూరితమై భ్రష్టుపట్టిందని మా అభిప్రాయం. భారీ స్థాయిలో మోసానికి పాల్పడ్డారు'' అని ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు ఆదేశాలను కొన్ని మార్పులతో యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించింది. ఉద్యోగాలు కోల్పోయిన టీచర్లు, సిబ్బంది ఇప్పటివరకూ తాము పొందిన జీతభత్యాలను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదంది. మానవీయ కారణాల రీత్యా కొందరు దివ్యాంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కోర్టు తన తాజా తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చి వారు ఉద్యోగంలోనే ఉంటారని స్పష్టంచేసింది. వివాదాస్పదంగా మారిన ఈ నియామకాలు 2016లో జరిగాయి.

తనకు న్యాయవ్యవస్థపై ఎంతో గౌరవం ఉన్నా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును మానవత్వ కోణంలో అంగీకరించలేకపోతున్నాను అని పశ్చిమబెంగాల్ సీఎం మమత పేర్కొన్నారు.తీర్పునకు కట్టుబడతానని స్పష్టంచేశారు.

## అక్రమ వలసలను నియంత్రించండి

# యూనస్‌కు ప్రధాని మోదీ సూచన

**ప్రధాని నరేంద్ర మోదీ, బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు యూనస్ బ్యాంకాక్‌లో సమావేశమయ్యారు.**



**ఈ-కబురు, బంగ్లాదేశ్**
తాత్కాలిక ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో వీరి సమావేశం జరిగింది. గత ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రభుత్వంలో యూనస్ కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భారత ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇదే. ఓవైపు బీజింగ్‌ఢాకాల మధ్య మిత్రత్వం పెరుగుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య చర్చలు జరగడం గమనార్హం. భేటీ సమయంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అక్కడే ఉన్నారు.

ఈ భేటీపై భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రి స్పందిస్తూ ''సుస్థిర, ప్రగతిశీల, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు ప్రధాని మోదీ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలే కేంద్రంగా ఉండే సంబంధాలకు భారత్ ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. ఇరు దేశాలు పరస్పర సహకారంతో సుదీర్ఘకాలం ప్రజలు పొందిన ఫలాలను గుర్తు చేశారు. వాస్తవిక దృక్పథంతో సాగే సానుకూల, నిర్మాణాత్మక బంధాన్ని న్యూఢిల్లీ ఆకాంక్షిస్తోందని యూనస్‌కు వెల్లడించారు. అదే సమయంలో సరిహద్దులో అక్రమ వలసలను నియంత్రించాలని ప్రధాని కోరారు. ముఖ్యంగా సరిహద్దు భద్రత, సుస్థిరతను కాపాడేందుకు రాత్రి వేళల్లో చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు'' అని మిస్రి వివరించారు. దీంతోపాటు బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతపై ఆందోళనను యూనస్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు.

ఈ భేటీ సందర్భంగా బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు యూనస్ భారత ప్రధాని మోదీకి ఓ పాత జ్ఞాపకాన్ని గుర్తుగా బహూకరించారు. 2015లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రధాని మోదీ చేతుల మీదుగా బంగారు పతకాన్ని ప్రొఫెసర్ యూనస్ అందుకొన్నారు. ఈ ఫొటోను తాజాగా ఆయన ప్రధానికి అందజేశారు.

వాస్తవానికి మోదీతో భేటీ కోసం యూనస్ తరపున బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ భారత్‌ను అభ్యర్థించింది. తాము భారత ప్రధానితో సమావేశం కోసం ఎదురు చూస్తున్నామని.. సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. షేక్ హసీనా దేశం వీడిన నాటినుంచి భారత్‌బంగ్లా సంబంధాల్లో కొంత ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు ఆ దేశంలోని మైనార్టీల రక్షణపై న్యూదిల్లీ కూడా పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. దీనికితోడు ఇటీవల మహమ్మద్ యూనస్ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఈ పరిస్థితికి మరింత ఆజ్యం పోసింది. ఈ వ్యాఖ్యలను మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఖండించారు. ఈశాన్య రాష్ట్రాలకు రోడ్లు, రైళ్లు, జలమార్గాలు, గ్రిడ్‌లు, పైప్‌లైన్లు ఉన్నాయన్నారు. బిమ్‌స్టెక్ దేశాలకు ఇది కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా అభివర్ణించారు.



## ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ..
# షేర్లు టపా టపా..

దేశీయ స్టాక్ మార్కెట్‌లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకటనల తర్వాత భారత ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండో సెషన్లో అమ్మకాలను కొనసాగించాయి. 30 షేర్ల సెన్సెక్స్ 930.67 పాయింట్లు లేదా 1.22 శాతం క్షీణించి 75,364.69 వద్ద స్థిరపడింది. సూచీ 76,258.12 నుంచి 75,240.55 శ్రేణిలో ట్రేడ్ అయింది. నిఫ్టీ 50 కూడా 345.65 పాయింట్లు లేదా 1.49 శాతం క్షీణించి 22,904.45 వద్ద స్థిరపడింది.

టాటా స్టీల్, టాటా మోటార్స్, లార్సెన్ అండ్ టూబ్రో, అదానీ పోర్ట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 8.36 శాతం వరకు నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్ 1.59 శాతం వరకు లాభపడ్డాయి.

నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ 3.56 శాతం క్షీణించడంతో స్మాల్ క్యాప్ షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ కూడా 2.91 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ మినహా అన్ని రంగాల సూచీలు నష్టాల్లో స్థిరపడగా, మెటల్, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, రియల్టీలు 26.5 శాతానికి పైగా నష్టపోయాయి.



## మునుపెన్నడూ లేని విధంగా!..
# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

**దాదాపు పదిరోజులుగా ఏ మాత్రం తగ్గని బంగారం ధరలు ఈ రోజు (ఏప్రిల్ 4) భారీగా తగ్గాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి. ఈ కథనంలో ఏ ప్రాంతంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకుందాం**

హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 84,000 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,640 వద్ద నిలిచాయి. నిన్న రూ. 500 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 540 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగిన బంగారం రేటు.. ఈ రోజు వరుసగా రూ. 1600, రూ. 1740 తగ్గింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి.

చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 1600, రూ. 1740 తగ్గింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 84,000 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 91,640 వద్ద ఉంది.

దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 84,150 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 91,790 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 1600, రూ. 1750 తక్కువ. అయితే.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు కొంత ఎక్కువగానే ఉంది.

**వెండి ధరలు**
బంగారం ధరలు మాత్రమే కాకుండా.. వెండి ధరలు భారీగా తగ్గాయి. ఈ రోజు (ఏప్రిల్ 4) కేజీ సిల్వర్ రేటు రూ. 1,08,000 చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 99,000 వద్దకు చేరింది.



# రూ.9.97 లక్షల
## డుకాటీ బైక్ లాంచ్: వివరాలు

డుకాటి స్క్రాంబ్లర్ ఐకాన్ డార్క్ మోడల్.. ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయింది. దీని ధర రూ. 9.97 లక్షల (ఎక్స్‌షోరూమ్, ఇండియా). ఈ బైక్ చూడటానికి దాని స్టాండర్డ్ మోడల్ కంటే భిన్నంగా ఉంటుంది. కానీ ఇంజిన్, పర్ఫామెన్స్ వంటి వాటిలో ఎటువంటి మార్పు లేదు.

డుకాటి స్క్రాంబ్లర్ ఐకాన్ డార్క్ ఎడిషన్ అనేది.. ప్రస్తుతం భారతదేశంలో అమ్మకానికి ఉన్న అత్యంత సరసమైన డుకాటి బైక్. ఇందులో 803 సీసీ ఇంజిన్ ఉంటుంది. ఇది 73 హార్స్ పవర్, 65.2 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. సుమారు 176 కేజీల బరువున్న ఈ బైక్ మంచి పనితీరుని అందిస్తుంది.

స్క్రాంబ్లర్ ఐకాన్ డార్క్ దాని మెయిన్ ఫ్రేమ్, సైకిల్ పార్ట్స్, ఎలక్ట్రానిక్స్ ప్యాకేజీ అన్నీ కూడా స్టాండర్డ్ మోడల్‌లో మాదిరిగానే ఉంటాయి. TFT డిస్ప్లే, రైడ్‌బైవైర్, కార్నరింగ్ ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఫీచర్స్ కూడా ఇందులో ఉన్నాయి. ఇవన్నీ రైడర్లకు మంచి రైడింగ్ అనుభూతిని అందిస్తాయి.

# వజ్రాల వ్యాపారం గతి తప్పుతుందా..?



**ప్రపంచ లగ్జరీ మార్కెట్‌కు ప్రతీకగా ఉన్న జెమ్స్ అండ్ జువెలరీ పరిశ్రమ ప్రస్తుతం సవాళ్లు ఎదుర్కొంటోంది. ఒకప్పుడు కళాత్మకత, ఆర్థిక సహకారం, ఉపాధి కల్పనకు ప్రసిద్ధి చెందిన ఈ రంగం ఇప్పుడు పెరుగుతున్న ఖర్చులు, మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య సమస్యలతో పోరాడుతోంది. దాంతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. ఈ రంగంలో ఉద్యోగ కల్పన కరువవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగంలో ఉపాధి పొందుతున్న కళాకారులు, రిటైలర్లు సంక్షోభంలోకి కూరుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.**



**సవాళ్లు ఇవే..**
రత్నాలు, ఆభరణాల పరిశ్రమ చాలాకాలంగా లగ్జరీకి సింబల్‌గా ఉంది. భారతదేశం, చైనా, యునైటెడ్ స్టేట్స్, యూరప్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థలకు బిలియన్ డాలర్ల కొద్దీ సహకారం అందిస్తుంది. ఈ విభాగంలో భారతదేశం ప్రపంచ మార్కెట్లో గణనీయమైన వాటాను కలిగి ఉంది. సూరత్‌లోని వజ్రాల పాలిషింగ్ కేంద్రం ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తుంది. అయితే ఇటీవలి సంవత్సరాల్లో పరిస్థితులు తలకిందులవుతున్నాయి.

ఈ రంగంలో వినియోగిస్తున్న ముడిసరుకుల ధరలు పెరగడం ప్రధాన సవాలుగా మారింది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, సరఫరా గొలుసు అడ్డంకుల కారణంగా బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు పెరిగాయి. అదేవిధంగా సహజమైన, ప్రయోగశాలలో అభివృద్ధి(ల్యాబ్ గ్రోన్ డైమండ్స్) చేసిన రత్నాల ఖర్చు విపరీతంగా హెచ్చుతగ్గులకు గురవుతుంది. మైనింగ్ అంతరాయాలు, ఇతర ప్రత్యామ్నాయాలకు పెరిగిన డిమాండ్ కారణంగా ఈ పరిస్థితులు దాపరించాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న నగల వ్యాపారులు, తయారీదారులకు పెరుగుతున్న ఖర్చులు తక్కువ మార్జిన్లను అందిస్తున్నాయి. దాంతో పోటీని తట్టుకోవడం కష్టమవుతుంది.

**మారుతున్న వినియోగదారుల ధోరణి**
ఈ విభాగంలో వినియోగదారుల ధోరణి మారుతుంది. యువకులు ముఖ్యంగా మిలీనియల్స్(1995 తర్వాత పుట్టినవారు), జెన్ జెడ్(2000 తర్వాత జన్మించినవారు) జువెలరీ కంటే వాటిని చౌకగా మార్కెట్ నుంచి కొనుగోలు చేసి దాని నుంచి పొందే అనుభవాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తరచుగా సాంప్రదాయ ఆభరణాలను ఎంచుకుంటున్నారు. దాంతో సహజ డైమండ్లను పోలి ఉండి, చౌకగా లభించే ప్రయోగశాలలో తయారు చేసిన వజ్రాల పెరుగుదల మార్కెట్‌ను మరింత దెబ్బతీసింది. వ్యాపారాల ఆర్థిక సమస్యను మరింత జఠిలం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా డిస్పోజబుల్ ఆదాయాల(ఖర్చులపోను మిగిలిన డబ్బు) ఖర్చును ప్రభావితం చేసింది. ఇది ఆభరణాలు వంటి లగ్జరీ కొనుగోళ్లను వాయిదా వేసేందుకు కారణమైంది.

**భౌగోళిక అనిశ్చితులు, సరఫరా గొలుసు సమస్యలు**
రత్నాలు, ఆభరణాల పరిశ్రమ ప్రపంచ వాణిజ్యంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇటీవలి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఈ వ్యాపారాన్ని మరింత బలహీన పరిచాయి. రఫ్ డైమండ్స్ ప్రధాన సరఫరాదారు అయిన రష్యాపై ఆంక్షలు సప్లైచెయిన్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ప్రభుత్వ యాజమాన్యంలోని వజ్రాల దిగ్గజం అల్రోసాపై ఆధారపడిన సంస్థలకు ఈ సమస్య ఎక్కువైంది. ఇంతలో ఆఫ్రికా వంటి రత్నాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో సంఘర్షణలు, అస్థిరత వల్ల విలువైన రాళ్ల సరఫరాకు పరిమిత అవకాశం ఉంది. ఇది ఖర్చులను పెంచి కొరతను సృష్టిస్తుంది.

**ఉద్యోగ నష్టాలు**
వ్యాపారులకు పెద్దగా మార్జిన్లు లేకపోవడంతో చేసేదేమిలేక ఉద్యోగులను తొలగిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని కొలువులు కోల్పోయే ప్రమాదం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ జెమ్స్ అండ్ జువెలరీ రంగం మైనర్లు, కట్టర్లు, డిజైనర్లు, సేల్స్ పర్సన్ల వంటి లక్షలాది మంది నైపుణ్యం కలిగిన కార్మికులకు ఉపాధి కల్పిస్తుంది. ఒక్క భారతదేశంలోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐదు మిలియన్లకు(50 లక్షలు) పైగా ఉద్యోగులు ఈ రంగంలో పని చేస్తున్నారు. వీరిలో చాలా మంది కొలువులు ప్రమాదంలో పడనున్నాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### కొత్త పంథా

ఈ రంగంలో కొద్దిమంది వ్యాపారులు రీసైకిల్ చేసిన లోహాలను మార్కెటింగ్ చేయడానికి మొగ్గు చూపుతున్నారు. మరికొందరు టెక్నాలజీని అందిపుచ్చుకుని ఖర్చులను తగ్గించడానికి, కస్టమర్ అనుభవాలను పెంపొందించడానికి 3డీ ప్రింటింగ్, వర్చువల్ ట్రై-ఆన్ సాధనాలను(ఇమేజ్ సాయంతో కస్టమర్లకు నప్పే ఆభరణాలు ఎంచుకోవడం) ఉపయోగిస్తున్నారు. ఫిజికల్ స్టోర్ల జోలికి పోకుండా తమ బ్రాండ్లు ప్రపంచ ప్రేక్షకులకు చేరువయ్యేందుకు వీలు కల్పిస్తూ ఈ-కామర్స్‌ను వాడుతున్నారు. భారత్‌లో ఈ రంగానికి ఊతమిచ్చేందుకు పన్ను రాయితీలు, సబ్సిడీలు, ఎగుమతి ప్రోత్సాహకాలు ఇవ్వాలని పారిశ్రామిక సంఘాలు కోరుతున్నాయి. సరఫరా గొలుసులను స్థిరీకరించడానికి, వాణిజ్య అడ్డంకులను తగ్గించడానికి అంతర్జాతీయ సహకారం మరింత ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నాయి.

# అభివృద్ధి చెందిన దేశంగా భారత్

**స్టార్టప్ మహాకుంభ్‌లో జితిన్ ప్రసాద**
**వికసిత్ భారత్‌లో సామాన్యుడికీ పాత్ర**
**సంస్కరణ, ఆచరణ, పరివర్తనకు రెడీ**



**న్యూఢిల్లీ:**
స్టార్టప్ ఎకోసిస్టమ్ ద్వారా సంస్కరణ, ఆచరణ, పరివర్తనకు భారత్ సంసిద్ధంగా ఉన్నట్లు కేంద్ర సహాయమంత్రి జితిన్ ప్రసాద పేర్కొన్నారు. 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా లేదా వికసిత్ భారత్‌గా ఆవిర్భవించడంలో సామాన్యుడు సైతం కీలక పాత్ర పోషించవలసి ఉన్నట్లు అభిప్రాయపడ్డారు. ప్రజలు సుస్థిర, పటిష్ట ప్రభుత్వానికి ఓటు వేయడంతో దేశం ధృడంగా ఉన్నట్లు స్టార్టప్ మహాకుంభ్ సందర్భంగా వాణిజ్యం, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, ఐటీ పరిశ్రమల సహాయ మంత్రి ప్రసాద వ్యాఖ్యానించారు. నూతన ఆవిష్కరణల స్టార్టప్ కమ్యూనిటీ, కొత్త ఆలోచనలతో ప్రధాని మోడీ లక్ష్యాలైన సంస్కరణ, ఆచరణ, పరివర్తనా భారత్‌కు మద్దతుగా నిలుస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. సామర్థ్యం, నైపుణ్యాలు గల భారత్ సవాళ్లకు సిద్ధమని ప్రపంచానికి చాటాలని సూచించారు.

**7 ట్రిలియన్ డాలర్లకు**
భారత్ 2030కల్లా భారత్ 7 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించే వీలున్నట్లు స్టార్టప్ మహాకుంభ్ సందర్భంగా ఐటీ పరిశ్రమల సమాఖ్య నాస్కామ్ ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ రంగం జీడీపీలో ట్రిలియన్ డాలర్లను సమకూర్చడం ద్వారా ఇందుకు కీలక పాత్ర పోషించనున్నట్లు పేర్కొన్నారు. ఆవిష్కరణలతో దేశ, విదేశీ సమస్యల పరిష్కారంలో టెక్నాలజీ రంగం ప్రాధాన్యత వహించనున్నట్లు తెలియజేశారు. దేశ భవిష్యత్ మార్పులలో టెక్నాలజీదే ప్రధాన పాత్రగా నిలవనున్నట్లు వ్యాఖ్యానించారు. డీప్ టెక్ ద్వారా హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర రంగాల పరివర్తనలో ఐటీ నాయకత్వం వహించనున్నట్లు అంచనా వేశారు. 2047కల్లా వికసిత్ భారత్‌గా ఆవిర్భవించే ప్రణాళికల్లో ఆర్థిక వృద్ధితోపాటు.. సాంకేతిక ఆవిష్కరణలు సైతం కీలక పాత్ర పోషించనున్నట్లు వివరించారు.

**గ్రోసరీ డెలివరీలు, ఐస్‌క్రీమ్ తయారీకాదు!**
స్టార్టప్‌లు హైటెక్‌పై దృష్టి పెట్టాలి
వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు దేశీ స్టార్టప్ కమ్యూనిటీ గ్రోసరీ డెలివరీలు, ఐస్‌క్రీమ్, చిప్స్ తయారీ నుంచి దృష్టి మరల్చాలని వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. సెమీకండక్టర్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఏఐ తదితర హైటెక్ రంగాలపై దృష్టి పెట్టాలని స్టార్టప్ మహాకుంభ్ సందర్భంగా సూచించారు. నిజానికి మరింతమంది దేశీ ఇన్వెస్టర్లు స్టార్టప్ ఎకోసిస్టమ్‌లోకి ప్రవేశించవలసిన అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు. 'డెలివరీ బాయ్‌లతో మనం సంతోషంగా ఉన్నామా? ఇదేనా భారత్ భవిష్యత్' అంటూ ప్రశ్నించారు. ఇది స్టార్టప్‌కాదని, ఇది ఎంట్రప్రెన్యూర్‌షిప్ అని వ్యాఖ్యానించారు. మరోపక్క రోబోటిక్స్, మెషీన్ లెర్నింగ్, 3డీ మ్యాన్యుఫాక్చరింగ్, తదుపరి తరం ఫ్యాక్టరీలు తయారవుతున్నట్లు తెలియజేశారు. కొత్త స్టార్టప్‌లు దేశ భవిష్యత్‌వైపు దృష్టి పెట్టాలని సూచించారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ, టెక్నలాజికల్ వృద్ధికి స్టార్టప్‌లు దోహదపడుతున్నట్లు తెలియజేశారు

### గ్రోసరీ డెలివరీలు, ఐస్‌క్రీమ్ తయారీకాదు!

**స్టార్టప్‌లు హైటెక్‌పై దృష్టి పెట్టాలి**

వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు దేశీ స్టార్టప్ కమ్యూనిటీ గ్రోసరీ డెలివరీలు, ఐస్‌క్రీమ్, చిప్స్ తయారీ నుంచి దృష్టి మరల్చాలని వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. సెమీకండక్టర్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఏఐ తదితర హైటెక్ రంగాలపై దృష్టి పెట్టాలని స్టార్టప్ మహాకుంభ్ సందర్భంగా సూచించారు. నిజానికి మరింతమంది దేశీ ఇన్వెస్టర్లు స్టార్టప్ ఎకోసిస్టమ్‌లోకి ప్రవేశించవలసిన అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు. 'డెలివరీ బాయ్‌లతో మనం సంతోషంగా ఉన్నామా? ఇదేనా భారత్ భవిష్యత్' అంటూ ప్రశ్నించారు. ఇది స్టార్టప్‌కాదని, ఇది ఎంట్రప్రెన్యూర్‌షిప్ అని వ్యాఖ్యానించారు. మరోపక్క రోబోటిక్స్, మెషీన్ లెర్నింగ్, 3డీ మ్యాన్యుఫాక్చరింగ్, తదుపరి తరం ఫ్యాక్టరీలు తయారవుతున్నట్లు తెలియజేశారు. కొత్త స్టార్టప్‌లు దేశ భవిష్యత్‌వైపు దృష్టి పెట్టాలని సూచించారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ, టెక్నలాజికల్ వృద్ధికి స్టార్టప్‌లు దోహదపడుతున్నట్లు తెలియజేశారు.

# రూ.44 కోట్ల విలువైన గోల్డ్ కార్డు ప్రదర్శించిన ట్రంప్

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఐదు మిలియన్ డాలర్ల(సుమారు రూ.44 కోట్లు) విలువైన కొత్త గోల్డ్ కార్డును ప్రదర్శించారు. ఇది మరో రెండు వారాల్లో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దాని మొదటి కొనుగోలుదారు ఎవరని విలేకరుల సమావేశంలో రిపోర్టర్ అడిగిన సమాధానానికి బదులిస్తూ ట్రంప్ తానేనన్నారు. ఐదు మిలియన్ డాలర్లు వెచ్చిస్తే గోల్డెన్ కార్డు మీది కూడా అవ్వొచ్చని చెప్పారు.**






సంపన్న విదేశీయులకు గోల్డ్ కార్డులను అందించడానికి ట్రంప్ ఈ కొత్త ప్రణాళికను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టారు. ఇది వారికి యూఎస్ రెసిడెన్సీ, పౌరసత్వానికి అవకాశం కల్పిస్తుంది. దాంతోపాటు అమెరికా ఖజానాకు ట్రిలియన్ల ఆదాయాన్ని సృష్టించగలదని, ఇది దేశ రుణాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుందని గతంలో తెలిపారు. కొత్త గోల్డెన్ కార్డు కొంత వరకు గ్రీన్ కార్డు మాదిరి వెసులుబాటు అందిస్తున్నా ప్రధానంగా సంపన్నులపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది.

**గోల్డెన్ కార్డులు**
అమెరికాలో పెట్టుబడిదారుల కోసం 35 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన వీసా(ఈబీ5 వీసా) పాలసీని ట్రంప్ మార్చాలని యోచించారు. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులకు 'గోల్డ్ కార్డ్' వీసాను మంజూరు చేశారు. ఈ వీసాను ఐదు మిలియన్ డాలర్లను వెచ్చించి పొందాల్సి ఉంటుంది. ఈ వీసాను పొందే వ్యక్తులు అమెరికాలో ధనవంతులై ప్రభుత్వానికి పన్నులు చెల్లించే అవకాశం ఉందని వ్యాఖ్యలు చేశారు. ఇది గ్రీన్ కార్డు తరహా సౌలభ్యాలను ఇస్తుందని, ఇది అమెరికన్ పౌరసత్వానికి ఒక మార్గం కాబోతుందన్నారు. ఈ కార్డును కొనుగోలు చేయడం ద్వారా సంపన్నులు తన దేశంలోకి వస్తారని ఆయన అన్నారు.

ఈ తరహా 'గోల్డెన్ వీసా'లు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 100 కంటే ఎక్కువ దేశాలు జారీ చేస్తున్నాయి. యూకే, స్పెయిన్, గ్రీస్, మాల్టా, ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ వంటి దేశాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు సంపన్నులకు ఈ వీసాలు ఇస్తున్నాయి. తాజాగా ట్రంప్ కూడా ఇదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నారు.

**ఈబీ-5 వీసాలు**
యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వెబ్‌సైట్ ప్రకారం, ఈబీ5 వీసా విధానాన్ని.. ఉద్యోగ కల్పనవిదేశీ పెట్టుబడిదారుల మూలధన పెట్టుబడుల ద్వారా యూఎస్ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి 1990లో కాంగ్రెస్ ఆమోదించింది. 2021 సెప్టెంబరు నుంచి 2022 సెప్టెంబరు 30వ తేదీ వరకు దాదాపు 8వేల మంది ఈ వీసాలను పొందారు.
ఈబీ5 ద్వారా పెట్టుబడిదారులు, వారి జీవిత భాగస్వాములు.. 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అవివాహిత పిల్లలు నాన్‌టార్గెటెడ్ ఎంప్లాయిమెంట్ ఏరియా (టీఈఏ) ప్రాజెక్టులో 1.8 మిలియన్ డాలర్లు లేదా టీఈఏ ప్రాజెక్టులో కనీసం 8,00,000 డాలర్లు పెట్టుబడి పెడితే శాశ్వత నివాసానికి అర్హులు. అయితే, ఈ వీసా విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని అధికారులు గుర్తించారు.
రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత జన్మతః పౌరసత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని తమ ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదని ట్రంప్ తెలిపారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతోంది.



# బాక్సాఫీస్ వద్ద ఎంపురాన్ జోరు.. ఆ జాబితాలో తొలి చిత్రంగా!

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన తాజా చిత్రం 'ఎల్2: ఎంపురాన్'. సలార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మార్చి 27న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం కలెక్షన్ల పరంగా రికార్డ్ సృష్టిస్తోంది. ఇప్పటికే రూ.100 కోట్ల మార్క్ దాటేసిన లూసిఫర్ సీక్వెల్.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. విడుదలైన ఎనిమిది రోజుల్లోనే క్రేజీ రికార్డ్‌ను సొంతం చేసుకుంది.

ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.250 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. గతేడాది సూపర్‌హిట్‌గా నిలిచిన మంజుమ్మెల్ బాయ్స్‌ను అధిగమించి అత్యధిక వసూళ్లు సాధించిన మలయాళ చిత్రంగా ఎంపురాన్ నిలిచింది. మంజుమ్మల్ బాయ్స్ రూ.242 కోట్లతో సాధించి మలయాళ మూవీ ఇండస్ట్రీలో రికార్డుకెక్కింది. తాజాగా ఆ రికార్డ్‌ను లూసిఫర్-2 అధిగమించింది. దీంతో మోహన్ లాల్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. 2019లో వచ్చిన లూసిఫర్ చిత్రానికి సీక్వెల్‌గా ఈ మూవీని భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. సుమారు రూ.140 కోట్ల బడ్జెట్‌తో పాన్ ఇండియా రేంజ్‌లో లూసిఫర్2 చిత్రాన్ని తెరకెక్కించారు.

ఇక దేశీయంగా వసూళ్లు పరిశీలిస్తే రూ.88.25 కోట్ల నికర వసూళ్లు సాధించింది. అలాగే ఓవర్‌సీస్‌లోనే ఎంపురాన్ అద్భుతాలు సృష్టిస్తోంది. ఏకంగా రూ.103 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లో ఖాయంగా కనిపిస్తోంది.



# ఆడిషన్స్‌కు వెళ్లేందుకు సిగ్గుపడను.. ఎందుకంటే: పూజా హెగ్డే

బుట్టబొమ్మ పూజా హెగ్డే ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది. అంతకుముందు సల్మాన్ ఖాన్ సరసన కిసీ కా భాయ్.. కిసీ కీ జాన్ చిత్రంలో కనిపించిన ముద్దుగుమ్మ.. ఇటీవలే దేవా మూవీలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. షాహిద్ కపూర్ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఇక సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా బుట్టబొమ్మకు అవకాశాలు మాత్రం క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెట్రో, జన నాయగన్ లాంటి సినిమాల్లో కనిపించనుంది. అంతేకాకుండా బాలీవుడ్‌లో వరుణ్ ధావన్‌తో సరసన హై జవానీ తో ఇష్క్ హోనా హైలో కూడా పూజా నటించనుంది.

అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ముద్దుగుమ్మ తన కెరీర్‌లో ఎదురైన అనుభవాలను పంచుకుంది. ఇటీవల ఓ తమిళ చిత్రం కోసం ఆడిషన్‌కు వెళ్లగా తనను తిరస్కరించారని బుట్టబొమ్మ తెలిపింది. అయితే తనను ఎందుకు రిజెక్ట్ చేశారో కూడా వివరించింది. ఆ పాత్రకు నా వయస్సు సరిపోదని.. అందువల్లే తిరస్కరించినట్లు పూజా వెల్లడించింది. నా కంటే కాస్తా ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎంపిక చేశారని పూజా చెప్పకొచ్చింది.

ఇలా ఆడిషన్స్‌కు వెళ్లడం వల్ల ఒక నటిగా తనను తాను నిరూపించుకోవడానికి సహాయపడుతుందని పూజా హెగ్డే పేర్కొంది. తాను ఎలాంటి పాత్రనైనా చేయగలననే నమ్మకం మేకర్స్‌కు కలిగించడమే నా ఉద్దేశమని చెప్పింది. తాను కష్టపడి పని చేయడానికి వెనకాడనని.. ఆడిషన్స్‌కు వెళ్లేందుకు అహంకారం ప్రదర్శించనని తెలిపింది. అ ఏదేమైనా ఒక నటిగా ఆడిషన్స్‌కు వెళ్లడానికి తాను ఎప్పుడు సిగ్గుపడనని అంటోంది మన బుట్టబొమ్మ.

కాగా.. పూజా హెగ్డే ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తోన్న రెట్రో మూవీలో కనిపించనుంది. కోలీవుడ్ స్టార్ సూర్య సరసన నటిస్తోంది. అంతేకాకుండా దళపతి విజయ్ మూవీ జన నాయగన్‌లో హీరోయిన్‌గా మెప్పించనుంది. బీస్ట్ తర్వాత విజయ్‌తో కలిసి పనిచేయనుంది.



# బయటవారే ఆ ఇండస్ట్రీని తిరిగి నిలబెడతారు..

## బాలీవుడ్‌పై విజయ్ దేవరకొండ కీలక వ్యాఖ్యలు

బాలీవుడ్‌లో తాజా పరిస్థితులను ఉద్దేశించి హీరో విజయ్ దేవరకొండ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పరిశ్రమ త్వరలో తిరిగి పూర్వ వైభవం సొంతం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

ముంబయి: హిందీ చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటోన్న తాజా ఇబ్బందులను ఉద్దేశించి నటుడు విజయ్ దేవరకొండ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పరిశ్రమ త్వరలోనే తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు దక్షిణాది సినిమాలకు విశేష ఆదరణ లభిస్తోందని ఆయన గుర్తు చేశారు. తెలుగు సినిమా ఈ స్థాయికి చేరడం వెనక ఎంతోమంది శ్రమ, కృషి ఉందన్నారు. 'బాహుబలి' సినిమాని ఉదహరిస్తూ విజయ్ దేవరకొండ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

"దక్షిణాది చిత్రపరిశ్రమ ఇప్పుడు ఉన్నతస్థాయిలో రాణిస్తోంది. ఇప్పుడైతే ఈ చిత్ర పరిశ్రమకు దేశవిదేశాల్లో గుర్తింపు ఉంది. ప్రేక్షకులు మా సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ, ఒకానొక సమయంలో ఇక్కడి సినిమాలకు సరైన గుర్తింపు ఉండేది కాదు. కాబట్టి, ఇదొక సర్కిల్ లాంటిది. రానున్న ఐదు లేదా పదేళ్లలో పరిస్థితులు మరోవిధంగా మారొచ్చు. బాలీవుడ్‌లో ఇప్పుడు ఒక లోటు ఏర్పడింది. ఆ లోటును తీర్చేందుకు త్వరలోనే కొత్త దర్శకులు పుట్టుకొస్తారు. హిందీ చిత్రపరిశ్రమ గొప్ప దర్శకులను ప్రేక్షకులకు అందించనుందని నమ్ముతున్నా. కాకపోతే వారు.. ముంబయికి సంబంధం లేకుండా బయటవారే అయి ఉంటారని అనిపిస్తోంది" అని విజయ్ దేవరకొండ అన్నారు.



# ఎన్టీఆర్‌కి పోటీగా రజినీకాంత్.. ఇక రచ్చే

కొన్నిరోజుల నుంచి అనుకున్నదే జరిగింది. సూపర్ స్టార్ రజినీకాంత్ 'కూలీ' .. ఎన్టీఆర్ పాన్ ఇండియా సినిమాకు పోటీగా నిలిచింది. సాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న థియేటర్లలోకి వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు పోస్టర్ కూడా రిలీజ్ చేశారు.

లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రజినీకాంత్ తో పాటు నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ కూడా ఉన్నాడని సమాచారం. ఇదివరకే షూటింగ్ పూర్తయినట్లు ప్రకటించారు. ఆగస్టు అంటే చాలా టైమ్ ఉంది కాబట్టి అన్ని పనులు అంతలోపు పూర్తి చేస్తారు.

మరోవైపు ఆగస్టు 14నే ఎన్టీఆర్ నటించిన బాలీవుడ్ మూవీ వార్ 2 రాబోతుంది. ఇందులో హృతిక్ రోషన్ మరో హీరో. నార్త్‌లో దీనికి పెద్దగా పోటీ ఉండకపోవచ్చు గానీ దక్షిణాదిలో మాత్రం 'కూలీ' పోటీ గ్యారంటీ. తొలుత కూలీ వారం లేటుగా రావొచ్చేమో అన్నారు కానీ లాంగ్ వీకెండ్ దృష్ట్యా ఆగస్టు 14నే వస్తామని క్లారిటీ ఇచ్చేశారు. దీంతో రజినీ vs తారక్ ఖరారైంది.





# 'నాకు 20 ఏళ్ల ఏజ్ గ్యాప్'.. సల్మాన్ రష్మిక జోడీపై అమీషా పటేల్

సల్మాన్ ఖాన్ ఇటీవలే సికందర్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ చిత్రంలో పుష్ప భామ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. అయితే ఊహించిన స్థాయిలో మాత్రం రాణించలేకపోతోంది. ఈ మూవీ రిలీజ్‌కు ముందు సల్లు భాయ్ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొన్నారు. అదే సమయంలో రష్మికతో సల్మాన్ ఏజ్ గ్యాప్‌పై పలువురు ప్రశ్నించారు. మీ కూతురి వయస్సున్న అమ్మాయితో ఎలా నటిస్తారంటూ నెట్టింట విమర్శలొచ్చాయి. దీనిపై సల్మాన్ సైతం స్పందించారు. ఆమెకు లేని ఇబ్బంది.. మీకు ఎందుకని ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడారు. భవిష్యత్తులో రష్మికకు పాప పుడితే ఆమెతో కూడా నటిస్తానని సల్మాన్ ఖాన్ అన్నారు.

తాజాగా ఈ వివాదంపై బాలీవుడ్ హీరోయిన్ అమీషా పటేల్ కూడా స్పందించారు. సినిమాల్లో నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ అనేది సాధారణ విషయమన్నారు. ఇటీవల ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో అమీషా పటేల్ మాట్లాడారు. అలాగే తనకు కూడా గదర్ చిత్రంలో సన్నీ డియోల్‌కు, నాకు దాదాపు 20 ఏళ్ల అంతరం ఉందని ఆమె గుర్తు చేశారు.

అమీషా మాట్లాడుతూ..' గదర్-2 సినిమాలో నాకు సన్నీ డియోల్‌కు 20 ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉంది. కానీ మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కవుట్ అయింది. అందుకే మూవీ సూపర్‌హిట్‌గా నిలిచింది. అలాగే సల్మాన్, రష్మిక జోడిని అభిమానులు ఇష్టపడుతున్నారు. నేను కూడా నాకంటే వయసులో చాలా పెద్ద హీరోలతో కలిసి పనిచేశానని' తెలిపింది.

# సాయికుమార్ మూవీ.. ఇన్నాళ్లకు ఓటీటీ స్ట్రీమింగ్



తెలుగులో ఎప్పటికప్పుడు కొత్త సినిమాలు వస్తుంటాయి. కాకపోతే థియేటర్లలోకి వచ్చిన కొన్ని ఓటీటీలోకి చాన్నాళ్ల తర్వాత వచ్చిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా ఓ తెలుగు మూవీ దాదాపు ఏడాది తర్వాత స్ట్రీమింగ్ లోకి వచ్చింది.

సాయికుమార్, ఆమని ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'లక్ష్మీ కటాక్షం'. గతేడాది మే 10న థియేటర్లలో రిలీజైంది. కానీ వచ్చి వెళ్లిన విషయం కూడా ఎవరికీ గుర్తులేదు. ఇప్పుడు 11 నెలల తర్వాత దీన్ని ఆహా ఓటీటీలోకి తీసుకొచ్చేశారు. ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది.

'లక్ష్మీ కటాక్షం' విషయానికి వస్తే.. రూ.100 కోట్ల ఖర్చు చేసి ఎమ్మెల్యే కావాలన్న రాజకీయ నేత (సాయికుమార్) ఒకరు. అలానే ఎన్నికల్లో రూపాయి ఖర్చు పెట్టనివ్వకుండా అడ్డుపడేందుకు ప్రయత్నిస్తున్న పోలీస్ అధికారి (వినయ్) ఒకరు. వీళ్లిద్దరి మధ్య సంఘర్షణే ఈ సినిమా కథ.



## చెన్నై అభిమానులకు పెద్ద పండగే..

# ఆ మ్యాచ్‌కు కెప్టెన్‌గా ధోనీ?

**ఐపీఎల్‌లో చెన్నై తదుపరి మ్యాచ్‌కు ధోనీ సారథ్య బాధ్యతలు వహించే అవకాశాలు ఉన్నాయి.**

చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లు చూసేందుకు తరలివచ్చే అభిమానుల్లో ఎక్కువ మంది ధోనీ ఆటను చూసేందుకే వస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. తమ అభిమాన ఆటగాడు క్రీజులో అలా కనిపిస్తే చాలు.. వారిలో ఎక్కడా లేని జోష్ వస్తుంది. అందుకు తగ్గట్టే మైదానాలు మార్మోగిపోతుంటాయి. మహీకి అభిమానుల్లో అంత క్రేజ్ ఉంది మరి. ప్రత్యర్థి జట్టు అభిమానులూ అతడిని ఆరాధిస్తుంటారు. మరి అలాంటి ధోనీ.. చెన్నై జట్టుకు కెప్టెన్సీ చేసే అవకాశం మరోసారి వస్తే.. ఇక అభిమానులకు ఆ రోజు పెద్ద పండగే.

ఏప్రిల్ 5న సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌కు ధోనీ కెప్టెన్సీ వహించే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే.. గత మ్యాచ్‌లో గాయపడ్డ సారథి రుతురాజ్ గైక్వాడ్ .. పూర్తిస్థాయిలో కోలుకోకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. రుతురాజ్ గాయంపై ఆ జట్టు బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ స్పందించాడు. చెపాక్ స్టేడియంలో ప్రాక్టీస్ సందర్భంగా అతడి ఫిట్‌నెస్‌ను అంచనా వేస్తామని తెలిపాడు. అతడు ఆడేది.. లేనిది.. మ్యాచ్ రోజే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశాడు. రుతురాజ్ ఈ మ్యాచ్‌కు దూరమైతే.. కెప్టెన్‌గా ఎవరికి అవకాశం ఇస్తారని ప్రశ్నించగా.. స్టంప్స్ వెనకలా చురుగ్గా కదిలే ఓ 'యువకుడికి' అంటూ హింట్ ఇచ్చాడు. రుతురాజ్ ఇప్పటికీ నొప్పితో బాధపడుతున్నాడని తెలిపాడు. శనివారం జరిగే మ్యాచ్‌కు రుతురాజ్ దూరమైతే.. మహీయే కెప్టెన్ అన్నమాట. దీంతో సారథ్య బాధ్యతల్లో ధోనీని మరోసారి చూసే అవకాశం అభిమానులకు దక్కనుంది.

ఇక మహేంద్ర సింగ్ ధోనీ.. చివరి సారిగా చెన్నైకి 2023లో కెప్టెన్సీ చేశాడు. ఆ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఐదు సార్లు టైటిల్ అందించి.. ఎక్కువ సార్లు టైటిల్ గెలిచిన ముంబయి సరసన చెన్నైని నిలిపాడు. ఆ తర్వాత సీజన్ నుంచి రుతురాజ్ సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.



## చాహల్‌తో డేటింగ్ రూమర్స్..

### తన రిలేషన్ గురించి చెప్పేసిన మహ్‌వశ్

**ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయంలో చాహల్-మహ్‌వశ్ కలిసి కనిపించడంతో వారి రిలేషన్ గురించి పలు వార్తలు వచ్చాయి. వాటిపై తాజాగా ఆమె స్పందించారు.**

భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, రేడియో జాకీ మహ్‌వశ్ ప్రేమలో ఉన్నారని గత కొంతకాలంగా రూమర్స్ వస్తున్నాయి. ఈ క్రమంలో తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మహ్‌వశ్ స్పందించింది. ఈ మేరకు ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడింది.

''నేను ఇప్పుడు సింగిల్‌గా, సంతోషంగా ఉన్నాను. వివాహానికి సంబంధించిన ప్రస్తుతం ఉన్న భావన నాకు అర్థం కాలేదు. నేను ఎవరినైనా పెళ్లి చేసుకోవాలనుకున్నప్పుడు వారితో మాత్రమే డేటింగ్‌కు వెళ్లే వ్యక్తిని. ఏదో అలా డేటింగ్‌కు వెళ్లే మనిషిని కాదు. ప్రస్తుతం నేను పిల్లలు, భవిష్యత్తు గురించి ఊహించుకోవడం మొదలుపెట్టాను'' అని మహ్‌వశ్ వెల్లడించింది.

ఇంతకుముందు కూడా ఆమె ఈతరహా పోస్టు పెట్టింది. ''నా జీవితంలోకి ఏ అబ్బాయి అయితే వస్తాడో.. అతనే ఏకైక వ్యక్తి అవుతాడు. అతడే నాకు స్నేహితుడు. అతనే నా ప్రియుడు. అతనే నా భర్త. నా జీవితం అతడి చుట్టూ తిరుగుతూనే ఉంటుంది. నాకు అవసరం లేని వ్యక్తులు వద్దు. ఆ సమయంలో నేను ఇతర అబ్బాయిలతో మాట్లాడలేను'' అని వీడియోను మహ్‌వశ్ షేర్ చేసింది. దానికి చాహల్ లైక్ చేశాడు.

దీంతో ఓ అభిమాని స్పందిస్తూ.. ''యుజీ భాయ్ ఆ మూల నుంచి నవ్వుతున్నాడు'' అంటూ కామెంట్ పెట్టాడు. 'ప్రతిదీ తాత్కాలికమే. చాహల్ ఇచ్చిన లైక్ శాశ్వతం' అంటూ మరొకరు స్పందించారు. గత ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయంలో వీరిద్దరూ మైదానంలో సందడి చేసిన సంగతి తెలిసిందే. అదే రిలేషన్‌షిప్ వార్తలకు కారణమైంది. ఈ క్రమంలోనే ఆమె స్పష్టత ఇచ్చింది.

## చదువు మ్యూజిక్ కెరీర్‌ను వదిలి..

# 'ధోనీ' నీడలో స్టార్ క్రికెటర్‌గా ఎదిగి!

**సీఎస్కే యువ పేసర్ మతీశా పతిరన శ్రీలంకలో ఫేమస్ అయ్యాడో లేదో కానీ.. ఐపీఎల్‌లో తన బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికిస్తున్నాడు.**









యువ క్రికెటర్లను ప్రోత్సహించడంలో ఎంఎస్ ధోనీ ఎప్పుడూ ముందుంటాడు. టీమ్ఇండియాకు ఆడే సమయంలోనూ ఛాన్స్‌లు ఇచ్చిన 'కెప్టెన్' కూల్.. ఇప్పుడు ఐపీఎల్‌లోనూ కుర్రాళ్లకు బాసటగా నిలుస్తున్నాడు. ఈ జాబితాలో మతీశా పతిరన ముందు వరుసలో ఉంటాడు. శ్రీలంకకు చెందిన ఈ యువ పేసర్‌ను స్టార్‌గా మార్చింది ధోనీనే. అందుకే అతడు ధోనిని 'క్రికెట్ ఫాదర్'గా పిలుస్తాడు. మరి పతిరన క్రికెట్ కెరీర్‌ను ఎంచుకోవడం వెనుక ఆసక్తికర స్టోరీనే ఉంది.

**మ్యూజిషియన్ల ఫ్యామిలీ..**
మతీశా పతిరన సర్టిఫైడ్ పియానిస్ట్.. సింగర్.. కాండీలో అతడిది సంగీత కుటుంబం. పతిరన తల్లిదండ్రులు అనురా, షైలికా పాటలు పాడతారు. తొలినాళ్లలో పతిరన చాలా సంగీత వాయిద్యాలను ప్రయత్నించాడు. అతడు బాగా చదువుకుని పైలట్ కావాలనేది మతీశా తల్లి ఆకాంక్ష. ప్రపంచమంతా విహరించాలని కోరుకునేవారు. ఇప్పుడూ ప్రపంచాన్ని చుట్టేస్తున్నప్పటికీ పైలట్‌గా కాకుండా క్రికెటర్‌గా అందరికీ సుపరిచితుడయ్యాడు. సంగీతం, చదువుపైనే పతిరన దృష్టి పెట్టాలని అతడి కుటుంబ భావించేది. కుటుంబంలో అతడే చిన్నోడు. ఇద్దరు సోదరీమణులు పతిరనను ఉద్దేశించి 'ప్రయోగశాలలో కుందేలులాంటోడు' అని పేర్కొన్నారు. పతరన చెడ్డ పిల్లాడు కాదని.. అలాగని బుద్ధిమంతుడేమీ కాదని ఆటపట్టించడం విశేషం.

**తొలుత బేస్‌బాల్ ప్లేయర్‌గా..**
చదువు, మ్యూజిక్‌ను కాదని పతిరన ఆటల వైపు వచ్చాడు. అయితే, మొదట క్రికెట్ కాకుండా బేస్‌బాల్‌తో కెరీర్‌ను ప్రారంభించాడు. ఏడో గ్రేడ్ వరకూ క్రికెట్ గురించి తెలియదట. ఆ తర్వాత ఓ సందర్భంలో అతడిలో సహజమైన యాక్షన్‌ను చూసి సీనియర్లు ఆడమని సూచించారు. అయితే, చదువును కొనసాగిస్తేనే ఆడేందుకు అంగీకరిస్తామని చెప్పామని.. అతడు మాత్రం అసలు పుస్తకాలే పట్టుకోలేదని తల్లి షైలికా వ్యాఖ్యానించారు.

**రూ. 13 కోట్లకు రిటైన్**
మతీశా పతిరన 2024 సీజన్‌లో కేవలం ఆరు మ్యాచులే ఆడాడు. గాయం కారణంగా మిగతా మ్యాచులకు దూరమయ్యాడు. అయినా సరే అతడిపై నమ్మకం ఉంచిన సీఎస్కే రూ.13 కోట్లతో రిటైన్ చేసుకుంది. 2023 సీజన్‌లో చెన్నై విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఎడిషన్‌లో 12 మ్యాచుల్లో 19 వికెట్లు పడగొట్టాడు. డెత్ బౌలర్‌గా పరుగులను నియంత్రించడం.. వికెట్లు తీయడం ఈ 'యువ మలింగ' స్పెషాలిటీ!

**ఆ విషయంలో తండ్రిగా భావిస్తా..**
తొలినాళ్లలో పతిరనను కొలంబోలోని ట్రినిటీ కళాశాలలో చేరాలని చమిందావాస్ సూచించాడు. శ్రీలంకలో ఇది అత్యంత ఖరీదైన ప్రైవేటు కళాశాల. ఇక్కడి నుంచి చాలామంది క్రీడాకారులు వచ్చారు. ప్రాథమిక స్థాయిలో టర్ఫ్ వికెట్‌పై ఆరు వికెట్ల ప్రదర్శన వీడియో వైరల్‌గా మారింది. అండర్ 19 జట్టులోకి వచ్చాడు. అక్కడ పెద్దగా ఆకట్టుకోలేకపోయినా.. అందరి దృష్టిని ఆకర్షించాడు. సీఎస్కే వీడియో అనలిస్ట్ లక్ష్మి నారాయణన్ దానిని గమనించి మేనేజ్‌మెంట్‌కు తెలియజేశాడు. అబుదాబి టీ10 టోర్నీలో పతిరన విజృంభించడంతో నెట్స్‌లో ప్రాక్టీస్ కోసం సీఎస్కే అతడిని ఎంపిక చేసింది. 'ధోనీ అప్పటి వరకు పతిరనను చూడలేదు. నెట్స్‌లోనే మొదటిసారి కలిశాడు. అతడిలో అద్భుతమైన సామర్థ్యం ఉందని గుర్తించాడు' అని సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ తెలిపారు. అప్పటికే మతీశ్ తీక్షణ చెన్నై జట్టులో సభ్యుడు. అతడి నుంచి మరిన్ని వీడియోలు తెప్పించారు. భారత వీసా కోసం పతిరన పేరెంట్స్‌కు సమాచారం ఇచ్చారు. ఐపీఎల్ 2022 సీజన్‌లో న్యూజిలాండ్ పేసర్ ఆడమ్ మిల్నే స్థానంలో పతిరనను తీసుకుంటున్నట్లు సీఎస్కే ప్రకటించింది. అప్పట్నుంచి ధోనీ మార్గదర్శకంలో పతిరన స్టార్‌గా ఎదిగాడు. ''ధోనీని నేను తండ్రిలా భావిస్తా. నా క్రికెట్ కెరీర్ ఇలా మారడానికి అతడి ప్రోత్సాహమే కారణం. ఇంటి దగ్గర నా తండ్రి ఎలా నన్ను జాగ్రత్తగా చూసుకుంటారో.. అలా క్రికెట్‌లో ధోనీ మద్దతు ఇచ్చారు'' అని మతీశా తెలిపాడు. ఇదే విషయాన్ని పతిరన తల్లిదండ్రులు కూడా చెప్పడం విశేషం.



## అర్ధశతకాలతో రాణించిన లఖ్‌నవూ ఓపెనర్లు.. పాండ్యకు 5 వికెట్లు.. ముంబయి లక్ష్యం 204

**ఐపీఎల్‌లో భాగంగా ముంబయితో జరుగుతోన్న మ్యాచ్‌లో లఖ్‌నవూ ఇన్నింగ్స్ ముగిసింది.**

**లఖ్‌నవూ:** ఐపీఎల్‌లో భాగంగా ముంబయితో జరుగుతోన్న మ్యాచ్‌లో లఖ్‌నవూఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్(60), మార్క్రమ్(53) అర్ధశతకాలతో రాణించారు. పూరన్ 12, పంత్ 2, బదోనీ 30, మిల్లర్ 27, సమద్ 4, శార్దూల్ 5, ఆకాశ్‌దీప్ 0, అవేశ్ 2 పరుగులు చేశారు. ముంబయి (MI) బౌలర్లలో పాండ్య అదరగొట్టాడు. ఏకంగా 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. విఘ్నేశ్, అశ్వనీ, బౌల్ట్ తలో వికెట్ తీశారు.

## ఆఖరి ఓవర్లో తడబడ్డ ముంబయి..

# ఉత్కంఠ పోరులో లఖ్‌నవూ విజయం

**ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో లఖ్‌నవూ 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.**



**లఖ్‌నవూ:** ఐపీఎల్ 18లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రెండో విజయం సాధించింది. ముంబయి ఇండియాతో జరిగిన ఉత్కంఠ పోరులో ఆ జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 204 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన హార్దిక్ సేన 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (67: 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), నమన్ ధీర్ (46: 24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. ముంబయి విజయానికి చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం కాగా 9 పరుగులే వచ్చాయి. లఖ్‌నవూ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, దిగ్వేష్, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (60: 31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), మార్‌క్రమ్ (53: 38 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచికొట్టారు. తొలి వికెట్‌కు ఈ జోడీ 76 పరుగులు చేసి జట్టుకు మంచి శుభారంభం అందించారు. అయుష్ బదోనీ (30: 19 బంతుల్లో 4 ఫోర్లు), డేవిడ్ మిల్లర్ (27: 14 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) రాణించారు. కెప్టెన్ రిషబ్ పంత్ (2) మరోసారి విఫలమయ్యాడు. పూరన్ (12), అబ్దుల్ సమద్ (4), శార్దూల్ ఠాకూర్ (5*), ఆకాశ్ దీప్ (0), అవేశ్ ఖాన్ (2*) పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ అదరగొట్టాడు. 4 ఓవర్లు వేసిన పాండ్య 36 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. బౌల్ట్, అశ్విని కుమార్, విఘ్నేశ్ పుతూర్ ఒక్కో వికెట్ తీశారు.

## అత్యంత ఖరీదైన ఆటగాడు...

# దానర్థం అది కాదు: వెంకటేశ్ అయ్యర్

**తొలి రెండు మ్యాచుల్లో విఫలమైన వెంకటేశ్ అయ్యర్.. కీలకమైన మ్యాచ్‌లో చెలరేగాడు. తన జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.**



ఐపీఎల్ 2025 సీజన్‌లో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో మూడో క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్ . కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తోన్న వెంకటేశ్ తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 29 బంతుల్లోనే 60 పరుగులు చేశాడు. అయితే, తొలి రెండు మ్యాచుల్లో 9 పరుగులు మాత్రమే చేశాడు. ఐపీఎల్ వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్ రూ.23.75 కోట్లకు దక్కించుకుంది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ.. అత్యధిక పెయిడ్ క్రికెటర్ అయినంత మాత్రాన ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు చేయాలనేమీ లేదని వ్యాఖ్యానించాడు.

''ఒక్కసారి ఐపీఎల్ మ్యాచులు ప్రారంభమైతే.. ప్లేయర్ అమ్ముడైంది రూ.20 లక్షలకా? రూ.20 కోట్లకా?అనేది అవసరం లేదు. ఇక్కడ డబ్బు మన ఆటను నిర్దేశించదు. మా జట్టులో రఘువంశీ యువ క్రికెటర్.. అద్భుతంగా ఆడాడు. ఇక్కడే హై పేమెంట్, అంచనాలపై ప్రశ్నలు వస్తాయి. అయితే, నేను జట్టు విజయంలో ఎప్పుడూ భాగస్వామ్యం అయ్యేందుకు ప్రయత్నించే క్రికెటర్‌ను. కొన్ని బంతులే ఉన్నప్పుడు దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తా. అప్పుడు పరుగులు చేయలేకపోయినా.. వేగంగా ఆడే ప్రయత్నం మాత్రం ముఖ్యం. నా జట్టు కోసం ఏదైనా చేస్తా. ఇక్కడ నేను అత్యధిక మొత్తం అందుకొనే క్రికెటర్‌నైనా ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు చేయాలని దానర్థం కాదు. ఐపీఎల్ మ్యాచ్ అంటేనే ఒత్తిడి ఉంటుంది. జట్టు విజయం కోసం ఏం చేశామనేదే కీలకం. అందులో నేనెప్పుడూ వెనకడుగు వేయను'' అని వెంకటేశ్ తెలిపాడు.

**బౌలింగ్ ఎవరని చూడను..**
సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో చివరి 12 బంతుల్లో వెంకటేశ్ అయ్యర్ రెండు బంతులు, రెండు సిక్స్‌లు బాదాడు. ఇన్నింగ్స్ 19వ ఓవర్‌ను పాట్ కమిన్స్ వేయగా.. 20 పరుగులు రాబట్టాడు. దీనిపై అయ్యర్ స్పందిస్తూ.. ''అక్కడ ఎవరు బౌలింగ్ చేస్తారనేది పట్టించుకోను. ఎలా బౌలింగ్ చేస్తాడనే దానిపై దృష్టిపెడతా. ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్‌ను చూసి హిట్టింగ్ చేయడానికి ప్రయత్నిస్తా'' అని వ్యాఖ్యానించాడు